త్రినేత్ర
సత్యం ధర్మం జ్ఞానం
www.trinethra.com
Hydeerabad
27 Dec, 2025
360° Digital News




కాంగ్రెస్ పార్టీపైన తెలంగాణ అంతటా తిరుగుబాటు మొదలైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. శనివారం మహబూబాబాద్ జిల్లాలో పార్టీ తరఫున ఎన్నికైన సర్పంచులను ఆయన సన్మానించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన జిల్లా సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లు.

## ఆగని సైబర్ మోసం

# 400 కోట్లు మాయం



### జాగ్రత్తగా ఉండకపోతే డబ్బులు పోతాయి..

**డిసెంబర్ 11వ తేదీన నాంపల్లికి చెందిన ఓ కోర్టు ఉద్యోగికి జలమండలి వారు పంపినట్లు ఓ వాట్సాప్ మెసేజ్ వచ్చింది. వెంటనే బిల్లు చెల్లించాలని, లేదంటే కనెక్షన్ కట్ చేస్తామని ఆ మెసేజ్‌లో హెచ్చరించారు. దీంతో అతను ఆ మెసేజ్ ద్వారా వచ్చిన ఓ రెండు ఏపీకే ఫైల్స్‌ను తన ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేశాడు. వాటిల్లో తన క్రెడిట్ కార్డు ద్వారా బిల్లు చెల్లించేందుకు సమాచారం నమోదు చేశాడు. తరువాత అతని క్రెడిట్ కార్డు నుంచి మొత్తం 3 ట్రాన్సాక్షన్లు జరగ్గా రూ.1.36 లక్షలను పోగొట్టుకున్నాడు.**

అలాగే మరో సంఘటనలో కొండాపూర్‌కు చెందిన ఓ వ్యక్తికి డిసెంబర్ 3న వాట్సాప్‌కు ఆర్‌టీవో చలాన్.ఏపీకే పేరిట ఓ ఫైల్ మెసేజ్ రూపంలో వచ్చింది. దీంతో అది నిజమే అని నమ్మిన ఆ వ్యక్తి ఆ ఫైల్‌ను డౌన్ లోడ్ చేసి ఇన్‌స్టాల్ చేశాడు. ఆర్‌టీవో చలాన్ చెల్లింపులు చేసేందుకు యత్నించాడు. దీంతో కొన్ని గంటల్లోనే అతని క్రెడిట్ కార్డు నుంచి 3 లావాదేవీలు జరిగాయి. వాటిల్లో అతను మొత్తం రూ.3.49 లక్షలను పోగొట్టుకున్నాడు.

పైన ఉదహరించిన రెండు సంఘటనలు ఈమధ్య కాలంలోనే జరిగాయి. ఇలాంటి సంఘటనలు ప్రస్తుతం తరచూ జరుగుతూనే ఉన్నాయి. సైబర్ నేరస్థులు ఏపీకే ఫైల్స్ పేరిట నకిలీ యాప్ లను ప్రజలకు వాట్సాప్ ద్వారా పంపిస్తున్నారు. వాటిని వారు పీఎం కిసాన్.ఏపీకే, ఆర్‌టీవో చలాన్.ఏపీకే, ఎలక్ట్రిసిటీ బిల్.ఏపీకే, ఎన్‌సీపీఐ కంప్లెయింట్.ఏపీకే, పీఎన్‌బీ వన్.ఏపీకే పేరిట పంపిస్తున్నారు. దీంతో ఆయా మెసేజ్ లు నిజమే అని నమ్మిన ప్రజలు వాటిపై ట్యాప్ చేసి ఓపెన్ చేస్తున్నారు. దీంతో వెంటనే ఆ నకిలీ యాప్‌లు ఫోన్లలో ఇన్‌స్టాల్ అవుతున్నాయి. తరువాత ఆ యాప్‌లు ఫోన్లను హ్యాక్ చేసి వాటిల్లో ఉన్న సమాచారాన్ని హ్యాకర్లకు చేరవేస్తున్నాయి. దీంతో కొన్ని నిమిషాలు లేదా గంటల్లోనే నేరస్థులు ప్రజల బ్యాంకు ఖాతాల్లో ఉన్న డబ్బును కాజేస్తున్నారు. అలాగే క్రెడిట్ కార్డుల సమాచారాన్ని, ఓటీపీలను సైతం హ్యాకింగ్ ద్వారా సేకరించి కార్డుల ద్వారా పెద్ద మొత్తంలో డబ్బును దోచేస్తున్నారు. ఇలాంటి సంఘటనలు ప్రస్తుతం దేశవ్యాప్తంగా అనేకం జరుగుతున్నాయని సైబర్ క్రైమ్ పోలీసులు తెలియజేస్తున్నారు.

**భారీ మొత్తంలో మోసాలు..**

కాగా ఒక్క తెలంగాణలోనే ఏపీకే ఫైల్స్ మోసాల ద్వారా ఈ ఏడాదిలో ప్రజలు ఏకంగా రూ.9.49 కోట్లను పోగొట్టుకున్నారని తెలంగాణ సైబర్ సెక్యూరిటీ

తరువాయి 2లో

# పంచాయతీ నిధులు నువ్వు తెచ్చేదేంది

### సీఎం రేవంత్‌పై ఎంపీ రఘునందన్‌రావు ఫైర్

- నేరుగా గ్రామాల అకౌంట్లలోకి ఆర్థికసంఘం ద్వారా నిధులు వస్తాయని వెల్లడి
- రెండేళ్లుగా పంచాయతీలను భ్రష్టుపట్టించారని ధ్వజం



ఇటీవల కొడంగల్‌లో జరిగిన సర్పంచ్‌ల అభినందన సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ మార్చి 31వ తేదీలోపు ఢిల్లీ నుంచి రూ. మూడు వేల కోట్లు తీసుకువచ్చి ఇస్తానని చేసిన వ్యాఖ్యలపై బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు మండిపడ్డారు. పంచాయతీ నిధులు నువ్వు తెచ్చేదేంది రేవంత్ అని ప్రశ్నించారు. నిధులు ఎలా వస్తాయో తెలియదని.. అడ్మినిస్ట్రేషన్‌పై పట్టు లేదని దుయ్యబట్టారు. కేంద్రప్రభుత్వం పదిహేనవ ఆర్థిక సంఘం ద్వారా నేరుగా పంచాయతీ అకౌంట్లలోకి నిధులు జమచేస్తుందని చెప్పారు. రెండేళ్లుగా పంచాయతీ ఎన్నికలు నిర్వహించకుండా స్థానిక సంస్థలను భ్రష్టుపట్టించారని మండిపడ్డారు. గ్రామీణ భారతం బాగుండాలంటే సర్పంచ్ ద్వారా మాత్రమే నిధులు ఖర్చు చేయాలని మహాత్మాగాంధీ కలలు కన్నారని గుర్తు చేశారు. రెండేళ్లుగా గ్రామాలను పట్టించుకోకుండా, ఎన్నికలు నిర్వహించకుండా, ఏం పనులు చేయకుండా నిర్వీర్యం చేశారని ఆరోపించారు. అటువంటి వాళ్లు ఇప్పుడు మహాత్మాగాంధీ పేరుతో తమపై విమర్శలు చేయడం బాధాకరమన్నారు.

**పంచాయతీలకు కేంద్రనిధులే ఆధారం**

గ్రామ పంచాయతీలు పూర్తిగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతోనే ఆధారపడి ఉంటాయని రఘునందన్‌రావు అన్నారు. రెండేళ్లుగా పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించకపోవడంతో నిధులు నిలిచిపోయాయని చెప్పారు. అందుకే ఎన్నికలు నిర్వహించారన్నారు. పదిహేనవ ఆర్థిక సంఘం ఒక్కొక్కరికి సంవత్సరానికి 815 రూపాయల చొప్పున, జనాభా ఆధారంగా ఆయా పంచాయతీలకు నిధులు ఇస్తుందని

తరువాయి 2లో

# 900 ఎకరాలను రైతులకు తిరిగివ్వాలి..

### సీఎం రేవంత్‌కు కవిత డిమాండ్

**త్రినేత్ర న్యూస్ :**

సీఎం రేవంత్ రెడ్డికి దమ్ముంటే.. వట్టెం రిజర్వాయర్ కింద రైతుల వద్ద తీసుకున్న 900 ఎకరాలను వారికి తిరిగి ఇవ్వాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగమైన వట్టెం రిజర్వాయర్‌ను కవిత పరిశీలించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. తెలంగాణ జాగృతి జనం బాట కార్యక్రమంతో అన్ని జిల్లాల్లో తిరగాలనే సకంల్పంతో ఆయా జిల్లాల్లో ఉండే క్షేత్రస్థాయి పరిస్థితులను పర్యవేక్షిస్తున్నాం. సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తున్నామని కవిత తెలిపారు. నాగర్‌కర్నూల్‌లో ఇప్పటి వరకు రైలు కూత వినపడలేదు. గద్వాల మాచర్ల లైన్ పూర్తయితే రైలు కూత వినపడే అవకాశం ఉంది. రైలు వచ్చే పని ఉమ్మడి ఏపీలో జరగలేదు. ప్రత్యేక రాష్ట్రం వచ్చి 12 ఏండ్లు అయినా ముందుకు వెళ్లలేదు. ఇప్పుడున్న నాగర్‌కర్నూల్ ఎంపీ



శ్రద్ధ తీసుకోవాలి. రైలు మార్గం వస్తే అభివృద్ధి జరుగుతుంది అని కవిత పేర్కొన్నారు.

**నీళ్లల్లో నిప్పు రవ్వలు రగిలిందే నీటి వాటా కోసం..**

తెలంగాణ జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా ఆయా జిల్లాల్లో విద్యాలయాలు, హాస్పిటల్స్, వాటర్

తరువాయి 2లో

# త్వరలో ఎన్డీఏలోకి శరద్ పవార్..

- **శివసేన మంత్రి సంచలన వ్యాఖ్యలు**

ఏ రాష్ట్ర రాజకీయాలు అర్థం అయినా మహారాష్ట్ర రాజకీయాలు మాత్రం ఎవ్వరికీ అర్థం కాదు. ప్రాంతీయ పార్టీలు రెండే కానీ.. వాటిలో కూడా చీలికలు.. కేంద్ర పార్టీలకు ఒకరు మద్దతు ఇవ్వడం, మరొకరు ఇవ్వకపోవడం.. ప్రభుత్వాలు కూడా అలాగే ఏర్పడతాయి. తాజాగా మహారాష్ట్ర రాజకీయాల్లో మరో అలజడి మొదలైంది. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ(ఎన్సీపీ) అధినేత శరద్ పవార్ త్వరలో ఎన్డీయే(NDA) కూటమిలో చేరబోతున్నారంటూ వార్తలు వస్తున్నాయి. ఈ వార్తలు ఆధారం లేనివి అయితే పెద్దగా ఎవ్వరూ దీని గురించి పట్టించుకునేవారు కాదు. కానీ.. ఈ వ్యాఖ్యలు చేసింది ఎవరో కాదు.. శివసేన పార్టీకి చెందిన ఏక్‌నాథ్ షిండే వర్గానికి చెందిన మంత్రి సంజయ్ షిర్సాత్. ప్రస్తుతం మహారాష్ట్రలో మూడు పార్టీలు కలిసి మహా యుతిగా ఏర్పడి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. ఇందులో రెండు ప్రాంతీయ పార్టీలు కలిశాయి. ఆ ప్రాంతీయ పార్టీలు కూడా రెండుగా చీలాయి. చీలిన ఒక వర్గం మాత్రం ఎన్డీఏకు మద్దతు ఇవ్వడంతో మహారాష్ట్రలో ప్రభుత్వం ఏర్పడింది.

ఎన్‌సీపీలో చీలిన రెండు వర్గాల్లో ఒకటి అజిత్ పవార్ వర్గం కాగా, మరోటి శరద్ పవార్ వర్గం. నిజానికి ఎన్‌సీపీ పార్టీ అధినేత శరద్ పవార్ అయినప్పటికీ.. అజిత్, శరద్



పవార్ మధ్య విభేదాలు రావడంతో ఆ పార్టీ రెండు వర్గాలుగా చీలిపోయింది. తాజాగా శరద్ పవార్ కూడా ఎన్డీఏలో త్వరలో చేరబోతున్నారంటూ ఆ రాష్ట్ర మంత్రియే చెప్పడం మహారాష్ట్ర రాజకీయాలను యూటర్న్ తిప్పింది.

**అజిత్ పవార్ వర్గంతో పొత్తుకు శరద్ పవార్ రెడీ**

నిజానికి త్వరలో పూణేలో జరగనున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల కోసం శరద్ పవార్ వర్గం.. అజిత్ పవార్ వర్గంతో పొత్తుకు సై అన్నట్లుగా తెలుస్తోంది. ఈనేపథ్యంలో శరద్ పవార్ ఎన్డీఏ కూటమిలో చేరేందుకు ఆసక్తి

తరువాయి 2లో

## జర్నలిస్టుల అక్రెడిటేషన్‌లపై

# శ్రీనివాస్ రెడ్డివే రాజకీయాలు

**త్రినేత్ర.న్యూస్ :**
డెస్కు జర్నలిస్టులకు మీడియా కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై తెలంగాణలోని జర్నలిస్టులందరూ పోరుబాట పట్టిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా శనివారం అన్ని జిల్లాల్లోని కలెక్టరేట్ల ఎదుట జర్నలిస్టులు నిరసనకు దిగారు. కలెక్టర్లకు వినతి పత్రాలు సమర్పించేందుకు ప్రయత్నించిన జర్నలిస్టులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి ఆయా పోలీసు స్టేషన్లకు తరలించారు. ఈ అరెస్టులపై మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ మండిపడ్డారు. ముషీరాబాద్ పోలీసు స్టేషన్‌కు తరలించిన జర్నలిస్టులను పరామర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.

అబద్ధాలు, తప్పుడు ప్రచారాలతో శ్రీనివాస్ రెడ్డి రాజకీయం చేస్తున్నారు. మేం రాజకీయాలు చేస్తున్నామని శ్రీనివాస్ రెడ్డి అనడం సరికాదు. అక్రిడిటేషన్ అనేది జర్నలిస్టుల హక్కు. ఈ హక్కును రేవంత్ రెడ్డి జాగ్రత్తగా గమనించాలి. మేం సాధించుకున్న హక్కును తీసుకోకండి. మీరు కొత్తగా అక్రిడిటేషన్లు ఇవ్వాల్సిన అవసరం లేదు. మీరు ఇచ్చిన వాగ్దానాలు, హామీలపై మేం మాట్లాడడం లేదు. 252 జీవోను సీఎం రేవంత్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరోసారి పరిశీలించాలి అని అల్లం నారాయణ సూచించారు. జర్నలిస్టుల హక్కుల గురించి మాట్లాడే రైట్ మాకుంది. మీ పాలనకు సంబంధించిన పోస్టుమార్టం గురించి మేం మాట్లాడడం లేదు.




జర్నలిస్టుల హక్కులకు భంగం కలుగుతుంది కాబట్టి ఒక జర్నలిస్టుగా, తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న జర్నలిస్టులుగా మా హక్కులను అడుగుతున్నాం. ఇందులో ఎలాంటి రాజకీయాలు లేవు. సీఎం రేవంత్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తక్షణమే జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలి. 10 వేల మందికి మాత్రమే అక్రిడిటేషన్, మీడియా కార్డులు ఇవ్వాలనుకోవడం సరికాదు. డెస్కు జర్నలిస్టులకు కూడా అక్రిడిటేషన్ కార్డులే ఇవ్వాలి. మీడియా కార్డులనే విభజన రాకూడదు. నియోజకవర్గ స్థాయిలోని విలేకరులకు కూడా అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలి. ఇంతకుముందున్న 23 వేల అక్రిడిటేషన్ కార్డులను అలానే కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నాం. మీరిచ్చిన ఏడో హామీని తుంగలో తొక్కి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. కలెక్టర్లకు వినతి పత్రం ఇస్తామంటే జర్నలిస్టులను అరెస్టు చేయడం సరికాదు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇది సబబు కాదు అని అల్లం నారాయణ పేర్కొన్నారు.

# పంచాయతీ నిధులు నువ్వు తెచ్చేదేంది

**మొదటిపేజీ తరువాయి..**
వివరించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంతో పాటు నిలిచిన రెండు సంవత్సరాలతో కలిపి మొత్తం మూడు ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన నిధులు నేరుగా గ్రామ పంచాయతీల అకౌంట్లలో జమ అవుతాయని వివరించారు. ఎవరు అడిగినా అడగకున్నా అవి కేంద్రప్రభుత్వం నేరుగా పంచాయతీలకు ఇస్తుందని, ఇందులో రాష్ట్రప్రభుత్వ పాత్ర శూన్యమని అన్నారు. గతంలో పంచాయతీలను కాంగ్రెస్ నిర్వీర్యం చేస్తే నరేంద్రమోడీ ప్రధాని అయిన తరువాత పంచాయతీ అకౌంట్లలోకి నేరుగా ఆర్థిక సంఘం నిధులు జమచేసే విధానాన్ని ప్రారంభించారని పేర్కొన్నారు.

**గ్రామీణ అవసరాలు తీర్చేందుకు ఉపాధి హామీ పథకం**
పంచాయతీలకు ఉన్న ఇంకో అకౌంటు ఉపాధి హామీ పథకం అకౌంటని చెప్పారు. దీనికింద ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి కేంద్రప్రభుత్వం రూ.1250 కోట్లు తెలంగాణ ప్రభుత్వానికి విడుదల చేసిందని అన్నారు. తొమ్మిది నెలల్లో ఖర్చు చేసింది రూ.250 కోట్లు మాత్రమేనని, ఇంకా వెయ్యి కోట్లు ఉన్నాయని పేర్కొన్నారు. గ్రామాల్లో పంచాయతీ భవనం, అంగన్‌వాడీ కేంద్రం భవనం, మహిళా సమాఖ్య భవన్ం, ఆహార దినుసుల నిల్వ కోసం భవన నిర్మాణాలు చేసుకోవచ్చని సర్పంచ్‌లకు సూచించారు. దీనికి అవసరమైన ప్రతిపాదనలు పంపించాలన్నారు. ఈ నిధులు సైతం కేంద్రమే భరిస్తుందన్నారు. పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చేది ఒకటేనని, మల్టీపర్పస్ వర్కర్ల వేతనాలు నెలకు రూ.9,500 చొప్పున చెల్లిస్తుందని వివరించారు. అవి కూడా మూడు నెలలు, ఆరు నెలలకు ఒకసారి జీతాలు చెల్లిస్తున్నారని ఆరోపించారు. మేజర్ పంచాయితీలలో కంప్యూటర్ ఆపరేటర్ ఉంటే ఆ వేతనం కూడా ఇస్తుందని చెప్పారు.

**ఇచ్చేది మేము.. చెప్పకునేది వారు..**
నిధులను కేంద్రప్రభుత్వం ఇస్తుంటే చెప్పుకునేది మాత్రం రాష్ట్ర ప్రభుత్వమని ఎద్దేవా చేశారు. మీడియా ముఖంగా నిధులు తామే ఇస్తున్నామని జబ్బలు చరుచుకుంటున్నారని దుయ్యబట్టారు. గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన శ్మశాన వాటికలు, పల్లె ప్రకృతి వనం వంటివి అన్నీ ఉపాధి హామీ పథకంలోని కేంద్రప్రభుత్వ నిధులతోనేనని అన్నారు. గ్రామాల్లో అవసరమైన వారికి పశువుల పాకలు, పౌల్ట్రీ ఫామ్‌లు, గొర్రెల పాకలు నిర్మించి ఇచ్చేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని చెప్పారు.

**శ్వేతపత్రం విడుదల చేయాలి**
గ్రామీణ ఉపాధి హామీ పథకానికి గాంధీ పేరు మార్పుపై కాంగ్రెస్ నాయకులు గగ్గోలు పెడుతున్నారని మండిపడిన రేవంత్ పేరు మార్పుపై చర్చ జరిపే బదులు పథకంలో వచ్చిన మార్పులపై నిర్మాణాత్మక సూచనలు ఇవ్వాలని హితవు పలికారు. ఖర్గేకు చిత్తశుద్ధి ఉంటే గాంధీ, నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ, సోనియా గాంధీల పేరుపై కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రారంభించిన సంక్షేమ పథకాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గాంధీ పేరుతో కేవలం రెండు, మూడు పథకాలు మాత్రమే ప్రారంభించి, ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ విధానాలు భారతదేశానికి, హిందువులకు వ్యతిరేకంగా ఉంటాయని మండిపడ్డారు.

## 400 కోట్లు మాయం

**మొదటిపేజీ తరువాయి..**
బ్యూరో (టీజీసీఎస్‌బీ) డీఎస్పీ ఎస్వీ హరి కృష్ణ వెల్లడించారు. మొత్తం 1505 సంఘటనల్లో ప్రజలు ఆ మొత్తాన్ని కోల్పోయారని అన్నారు. ఈ ఏడాది జనవరి నుంచి ఆగస్టు మధ్య కాలంలో ప్రజలు సైబర్ మోసాల ద్వారా భారీ మొత్తంలో డబ్బు నష్టపోయారు. ఉద్యోగాలు, పెట్టుబడుల పేరిట నేరస్థులు రూ.242 కోట్లు దోచేయగా, డిజిటల్ అరెస్టు పేరిట రూ.118 కోట్లు, నకిలీ కస్టమర్ కేర్‌తో రూ.33.7 కోట్లు, కేవైసీ అప్‌డేట్ పేరిట రూ.4 కోట్లు, రివార్డు పాయింట్ల పేరిట రూ.3.9 కోట్లు, బ్లాక్ మెయిల్ చేసి రూ.2.8 కోట్లు, ఎస్కార్ట్ మోసాలతో రూ.1.4 కోట్లు దోచేశారని సైబర్ క్రైమ్ పోలీసులు తెలిపారు.

**ఈ సూచనలు పాటించాలి..**
వాట్సాప్ లేదా ఇతర ఏ సోషల్ యాప్ ద్వారా అయినా సరే ఎవరైనా అపరిచిత వ్యక్తులు ఏపీకే ఫైల్‌సను పంపిస్తే ఓపెన్ చేయకూడదని, వాటిని వెంటనే డిలీట్ చేయాలని సైబర్ క్రైమ్ పోలీసులు సూచిస్తున్నారు. దీని వల్ల మోసాలకు గురి కాకుండా చూసుకోవచ్చు. అలాగే మన వ్యక్తిగత వివరాలు, సున్నితమైన సమాచారం, బ్యాంకింగ్ వివరాలు, యూజర్ ఐడీ, పాస్ వర్డ్, ఫోన్ నంబర్, పాన్ నంబర్, ఓటీపీ వంటి సమాచారాన్ని ఎవరికీ చెప్పకూడదని, కేవలం అధికారిక ప్రభుత్వ యాప్‌లు లేదా వెబ్ సైట్లలోనే లావాదేవీలను నిర్వహించాలని సూచిస్తున్నారు.

# త్వరలో ఎన్డీఏలోకి శరద్ పవార్..

చూపిస్తున్నారనే వార్తలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

**ఉద్ధవ్ ఠాక్రేతో శరద్ చేతులు కలుపుతారని ఊహించామా?**
భవిష్యత్తులో ఏమైనా జరగొచ్చు.. శరద్ పవార్ ఎన్డీయేలో చేరినా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదు. ఎందుకంటే ఉద్ధవ్ ఠాక్రేతో గతంలో శరద్ పవార్ చేతులు కలపలేదా? ఎవరో ఆ పొత్తును ఊహించారా? సోనియా గాంధీని వ్యతిరేకించి కాంగ్రెస్ నుంచి బయటికి వచ్చిన శరద్.. మళ్లీ అదే పార్టీతో పొత్తు పెట్టుకోలేదా? ఆయన రాజకీయ శైలి ఇలాగే ఉంటుంది. అజిత్ పవార్ వర్గంతో మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల కోసం పొత్తు పెట్టుకోవడం అనేది భవిష్యత్తు రాజకీయాల్లో కీలక మార్పునకు సంకేతం అని సంజయ్ షిర్సాత్ వ్యాఖ్యానించారు.

**ఇలాంటి వాటిని మేం సీరియస్‌గా తీసుకోం**
మంత్రి సంజయ్ వ్యాఖ్యలపై శరద్ పవార్ వర్గం స్పందించింది. నిరాధారమైన ఆరోపణలు అవి. మా చిత్తశుద్ధిపై అనుమానం కలిగించేందుకు ఈ వ్యాఖ్యలు చేస్తున్నారు. వీటిని మేం సీరియస్‌గా తీసుకోం. మా పార్టీకి కార్పొరేటర్ల బలం ఎక్కడ ఎక్కువగా ఉందో.. అక్కడ బీజేపీకి అడ్డుకట్ట వేయడానికే అజిత్ పవార్ వర్గంతో చర్చలు జరుపుతున్నామని ఎన్సీపీ నేత జయంత్ పాటిల్ స్పష్టం చేశారు.

బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల కోసం ఉద్ధవ్ ఠాక్రే శివసేన.. మహారాష్ట్ర నవ్‌నిర్మాణ్ సేనతో జట్టు కట్టిందని, కాంగ్రెస్ పార్టీతో తమ పార్టీ చర్చలు జరుపుతోందని జయంత్ పాటిల్ తెలిపారు.

ఈనేపథ్యంలో బీజేపీకి మద్దతు ఇస్తున్న అజిత్ పవార్ వర్గంతో శరద్ పవార్ చర్చలు జరపడం వల్ల కాంగ్రెస్ పార్టీ, ఉద్ధవ్ ఠాక్రే వర్గం అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది.

**చీలిక దిశగా మహా వికాస్ అఘాడి**
ఈనేపథ్యంలో మహా యుక్తి కాకుండా మహా వికాస్ అఘాడిగా ఏర్పడిన పార్టీల మధ్య తాజాగా విభేదాలు బయటపడుతున్నాయి. ఈ కూటమిలో ఉన్న ఉద్ధవ్ ఠాక్రే వర్గం అయిన శివసేన, శరద్ పవార్ వర్గం అయిన ఎన్‌సీపీ, సీపీఐ(ఎం), సీపీఐ.. ఈ పార్టీలు స్థానిక సంస్థల ఎన్నికల వేళ తమకు నచ్చిన దారి చూసుకుంటున్నాయి. అందుకే ఎన్నికల సమయంలో ఏర్పడిన మహా వికాస్ అఘాడి చీలిక దిశగా అడుగులు వేస్తోంది.

## 900 ఎకరాలను రైతులకు తిరిగివ్వాలి..

**మొదటిపేజీ తరువాయి..**
ప్రాజెక్టులను పరిశీలిస్తున్నాం. ఇవాళ వట్టెం రిజర్వాయర్‌ను పరిశీలించాం. ఎల్లూరు రిజర్వాయర్‌ను కూడా పరిశీలిస్తాం. తెలంగాణ ఆవిర్భావం తర్వాత కూడా కృష్ణా జలాల్లో మనకు అన్యాయం జరిగింది. అసలు యుద్ధం జరిగిందే నీళ్లల్లో నిప్పు రవ్వలు రగిలిందే నీటి వాటా కోసం. ఉమ్మడి మహబూబ్‌నగర్‌లో కృష్ణా నది 308 కి.మీ. పారుతది. నీళ్లను పూర్తిస్థాయిలో వాడుకోలేదు. 299 టీఎంసీలు వాడుకునే పిరస్థితి ఉందని చెప్పారు కానీ వాడుకోలేదు. 550 టీఎంసీలు రావాలి మనకు.. పాలమూరు రంగారెడ్డి కట్టినప్పుడు 90 టీఎంసీలతో కడుతున్నామని బీఆర్ఎస్ ప్రభుత్వం మొదలుపెట్టింది. కాళేశ్వరం ఉరుకులు పరుగులు పెట్టినట్టు పాలమూరు పరుగులు పెట్టి ఉంటే రిజల్ట్ వేరేలా ఉండేది అని కవిత పేర్కొన్నారు.

**45 టీఎంసీలు చాలని ఉత్తరం రాసింది..**
తెలంగాణ ఏర్పటయ్యాక ఉమ్మడి పాలమూరులో ఆరున్నర లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చామని చెబుతున్నారు. అది వాస్తవం. 30 లక్షల ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఉమ్మడి పాలమూరులో 25 లక్షల ఎకరాల్లో పంటలు పండిస్తారు. అంటే 12 ఏండ్లలో ఆరున్నర లక్షల ఎకరాలకు నీళ్లు ఇవ్వడం తక్కువ. ప్రాజెక్టులు పూర్తి చేయకపోవడం వల్ల పెద్ద నష్టం జరిగింది. వరద నీరు చెప్పి ఏపీ ప్రాజెక్టులు కడుతుంది. కాబట్టి వారికి ట్రిబ్యునల్స్ మద్దతు తెలుపుతుంది. ఇప్పటికే పాలమూరు ఎత్తిపోతల పూర్తి చేసి ఉంటే 90 టీఎంసీల హక్కు మనకు వస్తుండే. ఇప్పుడు అది జరగలేదు. కాంగ్రెస్ ఏం చేసింది ఉన్న 90 టీఎంసీలను కూడా ఊడగొట్టి.. 45 టీఎంసీలు చాలని ఉత్తరం రాసింది అని కవిత ధ్వజమెత్తారు.

**గురువును సంతృప్తి పరిచేందుకు పాలమూరును పక్కన పెట్టిండు..**
పాలమూరు ఎత్తిపోతలలో 21 ప్యాకేజీలు ఉన్నాయి.. వికారాబాద్, రంగారెడ్డి, డిండి ప్యాకేజీలు ఎగిరిపోయాయి. మిగిలిన 18 ప్యాకేజీల్లో నారాయణపేట కొడంగల్ అని కొత్త స్కీం పెట్టిండు రేవంత్ రెడ్డి. దీనికి ఇన్‌టెక్ పాయింట్ బీమాలో పెట్టుకున్నడు. ఇన్‌టెక్ పాయింట్ జూరాలలో పెట్టుకుంటే ఎక్కువ వాడుకునే అవకాశం ఉంటది. ఈయన కూడా గురువును సంతృప్తి పరిచేందుకు పాలమూరు ఎత్తిపోతలను కంప్లీట్‌గా పక్కన పెట్టిండు అని అర్థమవుతుంది. వట్టెం రిజర్వాయర్ కింద 900 ఎకరాలు నల్ల మట్టిని తీసుకోవటానికి అప్పజెప్పారు. ఇప్పుడు ఆ 900 ఎకరాల భూమి ఏమైంది? ఆ భూమంతా కాంట్రాక్టర్ల చేతిలో ఉంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దమ్ముంటే ఈ 9 వందల ఎకరాలను రైతులకు తిరిగి ఇవ్వాలి అని కవిత డిమాండ్ చేశారు.

**రేవంత్ రెడ్డి డైవర్షన్, కరప్షన్ పాలిటిక్స్..**
నాగర్‌కర్నూల్ మెడికల్ కాలేజీ కోసం దళితులకు కేటాయించిన 40 ఎకరాల అసైన్డ్ భూములను దౌర్జన్యం చేసి వారి నోళ్లు మూయించి భూములను గుంజుకున్నారు. ఈ భూముల విషయంలో కలెక్టర్ కచ్చితంగా రివ్యూ చేయాలి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేవలం డైవర్షన్, కరప్షన్ పాలిటిక్స్‌ను మాత్రమే నమ్ముకున్నడు. కొడంగల్ నారాయణ పేట్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో తట్టెడు మట్టి తీయకున్న వెయ్యి కోట్లు మేఘా కృష్ణా రెడ్డికి, వెయ్యి కోట్లు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి చెల్లించిండు అని కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు.

## సంక్రాంతి సెలవులు 8 రోజులు..!

**త్వరలోనే అధికారిక ఉత్తర్వులు..!!**
త్రినేత్ర న్యూస్ : రాష్ట్రంలో సంక్రాంతి సెలవుల ప్రకటనపై ఉత్కంఠ కొనసాగుతూనే ఉంది. ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం 5 రోజులు మాత్రమే సంక్రాంతి పండుగకు సెలవులు ఇచ్చారు. కానీ మరో మూడు రోజులు సెలవులు పొడిగించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. మొత్తానికి సంక్రాంతి సెలవులపై వచ్చే వారం స్పష్టత వచ్చే అవకాశం ఉంది. 2026లో వచ్చే సంక్రాంతి పండుగకు జనవరి 11 నుంచి 15వ తేదీ వరకు సెలవులు ప్రకటిస్తున్నట్లు ఇప్పటికే పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే జనవరి 10వ తేదీన రెండో శనివారం కాబట్టి ఒక రోజు అదనంగా కలిసి వస్తుంది. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన 2026 సెలవుల క్యాలెండర్ ప్రకారం జనవరి 15న సంక్రాంతి హాలిడే, 16న కనుమ హాలిడే(ఆప్షనల్ హాలిడే) ప్రకటించింది. ఈ క్రమంలో జనవరి 18వ తేదీ వరకు సంక్రాంతి సెలవులు ప్రకటించాలని టీచర్ల యూనియన్లు డిమాండ్ చేస్తున్నాయి.

## జర్నలిస్టుల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం

**త్రినేత్ర.న్యూస్ :**

తెలంగాణ వ్యాప్తంగా జర్నలిస్టుల అక్రమ అరెస్టులను మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ డెస్కు జర్నలిస్టులు ఇవాళ ఆయా జిల్లాల కలెక్టరేట్‌ల ముట్టడికి పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో జర్నలిస్టులను పోలీసులు అరెస్టు చేసి, వారి గొంతును నొక్కారు.

జర్నలిస్టుల అక్రమ అరెస్టులపై హరీశ్‌రావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఏడవ గ్యారంటీ ప్రజాస్వామ్యం అన్నారు. ప్రశ్నిస్తే అరెస్ట్ చేస్తున్నారు. ఉక్కు పాదంతో అణిచివేస్తున్నారు... వారికి ధర్నా చేసే హక్కు లేదా, దరఖాస్తు ఇచ్చే హక్కు లేదా..? ఇదేనా మీరు ఇస్తానన్న ఏడవ గ్యారంటీ అని హరీశ్‌రావు ప్రశ్నించారు. జర్నలిస్టులకు కేసీఆర్ 26,000 అక్రిడేషన్ కార్డులు ఇచ్చారు. రిపోర్టింగ్ జర్నలిస్టులకు, డెస్క్ జర్నలిస్టులకు అనే తేడా లేకుండా అక్రిడేషన్ కార్డులు ఇచ్చారు. మేము అధికారంలోకి వస్తే ఇండ్లు ఇస్తాం, ఇంటి స్థలాలను ఇస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి అక్రిడేషన్ కార్డులను 10 వేలకు తగ్గించడం దుర్మార్గం. బీఆర్ఎస్ పార్టీ పక్షాన దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. సోషల్ మీడియా, యూట్యూబ్ జర్నలిస్టులను టెర్రరిస్టులుగా పోల్చడం దారుణం. జర్నలిస్టుల పోరాటానికి బీఆర్ఎస్ పూర్తి మద్దతు తెలుపుతుంది. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో జర్నలిస్టుల తరఫున రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీస్తాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## విశాఖ స్టీల్ ప్లాంట్‌పై కేంద్రం కుట్రలు: జగ్గారెడ్డి




విశాఖ స్టీల్ ప్లాంట్ పై రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి కేంద్రం కుట్రలు చేస్తోందని కాంగ్రెస్ నాయకుడు జగ్గారెడ్డి ఆరోపించారు. విజయవాడ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌లకు దోస్తీ ఉందని అన్నారు. అయినా ప్రైవేటీకరణను ఎందుకు ఆపడం లేదని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్‌లో పాలకులు మారినా స్టీల్ ప్లాంటు ప్రైవేటీకరణను మాత్రం ఆపలేకపోయారని విమర్శించారు. స్టీల్ ప్లాంట్‌పై మాటమార్చిన బాబు, జగన్‌లకు మాట్లాడే అర్హత లేదని మండిపడ్డారు. ఉమ్మడి రాష్ట్రంలో ఎవరూ బహిరంగంగా విభజన వద్దని అనని సమయంలోనే తాను విభజన చేయకూడదని మాట్లాడానని గుర్తు చేశారు. తనకు ఏపీ అభివృద్ధి కూడా ముఖ్యమేనని చెప్పారు. రెండు రాష్ట్రాలు అభివృద్ధి చెందాలన్నదే తన అభిమతమని

## సీఎం కుర్చీకున్న విలువను రేవంత్ నాశనం చేస్తున్నారు...



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వినియోగిస్తున్న భాష మనిషి భాషలా లేదని, సభ్య సమాజం అసహ్యించుకునే నీచమైన పశుభాషలా ఉందని బీఆర్ఎస్ నాయకుడు, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కుమార్ మండిపడ్డారు. ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రి అనే విషయాన్ని మర్చిపోయి, బాధ్యత గల పదవిలో ఉండి కూడా వీధి రౌడీల కంటే హీనంగా మాట్లాడుతున్నారని నిప్పులు చెరిగారు. కొడంగల్ వేదికగా సర్పంచ్‌లతో నిర్వహించిన సమావేశంలో తెలంగాణ ఆత్మగౌరవాన్ని దిగజార్చుతూ సీఎం కుర్చీకున్న విలువను సర్వనాశనం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు ఆయన నేర్పుతున్నది గ్రామ స్వరాజ్యమా లేక బూతుల సామ్రాజ్యమా అని ప్రశ్నించారు. సీఎం రేవంత్‌రెడ్డికి దాసోజు బహిరంగ లేఖ విడుదల చేశారు. రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య సంస్కారం, అభివృద్ధిని విస్మరించి అహంకారపు బూతు భాషా పాలనకు దిగజారిన రేవంత్ వైఖరి పట్ల నిరసనగా,

# రేవంత్.. నిన్ను బొక్కలోకి నూకుతం

**రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సోకుల కోసం సింగరేణి డబ్బును విచ్చలవిడిగా వినియోగిస్తున్నాడని మాజీ మంత్రి హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. సింగరేణి భవన్ వద్ద అన్‌ఫిట్ కోసం వినతి పత్రం ఇచ్చేందుకు వచ్చిన కార్మికులను లోపలికి అనుమతించకుండా బయటనే కూర్చోబెట్టడంపై సింగరేణి సిబ్బందిపై హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం సింగరేణి అధికారులను కలిసి కార్మికుల సమస్యలపై వినతిపత్రం సమర్పించారు.**



**త్రినేత్ర.న్యూస్ :**

ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. సింగరేణిని ప్రైవేట్ పరం చేసే కుట్రలు చేస్తున్నారు. విద్యుత్ బకాయిలు భారీగా పేరుకుపోయాయి. సింగరేణికి ప్రభుత్వ బకాయిలు చెల్లించాలి. సింగరేణి డబ్బులతో రేవంత్ ఫుట్‌బాల్ మ్యాచ్ ఆడారు. ఒకవైపు జీతాలు లేక కార్మికులు ఇబ్బందులు పడుతుంటే.. సీఎం తన సోకుల కోసం సింగరేణి డబ్బులు వాడుతున్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక ఫుట్‌బాల్ మ్యాచ్‌ల పై విచారణ చేస్తాం. అక్రమాలకు పాల్పడిన వారిని జైలుకు పంపుతాం అని హరీశ్‌రావు హెచ్చరించారు. సింగరేణిలో క్యాన్సర్ వచ్చిన వాళ్లను, గుండెకు బైపాస్ సర్జరీ చేసిన వాళ్లను, కాళ్లు కండ్లు లేని వాళ్లను కూడా మెడికల్ బోర్డు సభ్యులు ఫిట్‌గా ఉన్నారంటూ ఉద్యోగం చేసుకోమని అంటున్నారు. సర్జరీలతో ఇబ్బందులు పడుతున్నామని తమకు విరమణ ఇవ్వాలని కోరినా కూడా మెడికల్ బోర్డు సభ్యులు అన్‌ఫిట్ సర్టిఫికెట్ ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారు. రెండు సార్లు బోర్డు పెడితే మొదటి సారి 55 మంది వెళ్తే అందులో ఐదుగురిని మాత్రమే.. రెండోసారి 123 మంది వెళ్తే అందులో 23 మందిని మాత్రమే మెడికల్‌గా అన్‌ఫిట్ చేశారు అని హరీశ్‌రావు గుర్తు చేశారు.

రేపు బీఆర్ఎస్ వచ్చిన తర్వాత ఈ ఫుట్ బాల్ మ్యాచుల మీద, నువ్వు ఫుట్ బాల్ మీద పెట్టిన రూ.110 కోట్ల మీద ఎంక్వయిరీ వేసి మిమ్మల్ని బొక్కలో నూకుతం. ఎవని అయ్య సొత్తు అని రూ. 10 కోట్ల సింగరేణి సొమ్ముతో మెస్సీతో ఫుట్ బాల్ ఆడినవ్. సింగరేణిలో జీతాలు ఇవ్వడానికే డబ్బులు లేవు. నువ్వు ఫుట్ బాల్ ఆడి ఫోటోలు దిగడానికి రూ.10 కోట్లు ఎలా తీసుకుంటావు

**ఈరోజు జర్నలిస్టులను రాష్ట్రవ్యాప్తంగా అక్రమ అరెస్టులు చేస్తున్నారు. అరెస్ట్ చేసిన జర్నలిస్టులను వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కును కల్పిస్తానని రేవంత్ రెడ్డి చెప్పి, ఈరోజు జర్నలిస్టులను అక్రమంగా అరెస్టులు చేస్తున్నాడని హరీశ్‌రావు మండిపడ్డారు.**



## నేను మొదలు పెడితే మూడు, నాలుగు భాషల్లో తిడుతా..

**త్రినేత్ర.న్యూస్ :**

సీఎం రేవంత్ రెడ్డి ఒక్క భాషలోనే తిడతాడు.. కానీ నేను మొదలు పెడితే మూడు, నాలుగు భాషల్లో తిడుతానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాస్ వార్నింగ్ ఇచ్చారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ సర్పంచ్‌ల సన్మాన కార్యక్రమానికి కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కేసీఆర్ కాలు బయటపెట్టంగనే కొన్ని జంతువులు మొరుగుతున్నాయి. ఒక్కసారి ప్రెస్ ముందట కనబడంగనే కొందరికి అజీర్తి అవుతుంది. 72 ఏండ్ల పెద్ద మనిషి, రెండుసార్లు సీఎంగా ఎన్నుకోబడ్డ నాయకులు.. తెలంగాణ తెచ్చిన వ్యక్తిని పట్టుకొని నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారు. ఒకసారి కాలు విరిగిందని ఆనందం.. ఇంకోసారి ఆయన చనిపోవాలని శాపనార్థాలు. ఇది మంచి పద్ధతేనా. మాకు మాటలు రావా..? బూతులు రావా..? రేవంత్ రెడ్డి నీకు చెబుతున్నా.. నీకు ఒక్కటే భాష వచ్చు.. నీవు ఒక్కటే భాషలో తిట్టగలవు. నాకు మూడు భాషలు వచ్చు.. నేను గట్టిగా అనుకుంటే తెలుగు, ఇంగ్లీష్, హిందీతో పాటు ఉర్దూలో కూడా తిడుతా. లంబాడా సోదరుల భాష నేర్చుకుని దాంట్లో కూడా తిడుతా. సీఎం కుర్చీకి గౌరవం ఇచ్చి తిడుతలేం. మా అమ్మ నాన్న నేర్పిన సంస్కారంతో తిట్టడం లేదు అని కేటీఆర్ పేర్కొన్నారు. నేను గుంటూరులో చదువుకోవడం తప్పయితే.. నీవు భీమవరం నుంచి

### ఇది సిటీలు కొట్టే ముచ్చట కాదు.. సిగ్గుపడే ముచ్చట..

పోతే మా ఒక్క సీటు పోతది.. కానీ సీఎంగా కేసీఆర్ ఉంటడు అని అనుకున్నారు.. అలా రాష్ట్రంలోని పలు నియోజకవర్గంలో జరిగింది.. దాంతోనే మనం అధికారం కోల్పోవాల్సి వచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. దీంతో కొంతమంది గులాబీ శ్రేణులు సిటీలు కొట్టారు. వెంటనే కేటీఆర్ జోక్యం చేసుకుని.. ఇది సీటీలు కొట్టే ముచ్చట కాదు.. సిగ్గుపడే ముచ్చట అని పేర్కొన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ సర్పంచ్‌ల సన్మాన కార్యక్రమంలో కేటీఆర్ ఈ విధంగా మాట్లాడారు. రాష్ట్రంలోని అనేక గ్రామపంచాతయిల్లో గులాబీ సైనికులు వీరోచితంగా పోరాడి, అధికార పార్టీ అరాచకాలను ఎదుర్కొని గెలిచిన బీఆర్ఎస్ అభ్యర్థులందరికీ శుభాకాంక్షలు. ఒక్క ఓటుతో, పది ఓట్లతో ఓడిపోయిన వారందరికీ కూడా అభినందలు. గెలిపించిన మీ అందరికీ కూడా అభినందనలు అని గులాబీ సైన్యాన్ని ఉద్దేశించి కేటీఆర్ వ్యాఖ్యానించారు. కానీ తెలంగాణలో భిన్నంగా పరిస్థితి సర్పంచ్, మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికలు అధికారంలోకి ఉన్న వారికి అనుకూలంగా జరుగుతాయి. కానీ తెలంగాణలో భిన్నంగా పరి

## న్యూఇయర్ రోజు ఫ్యామిలీతో ఉంటారా.. జైల్లో ఉంటారా

నూతన సంవత్సర వేడుకల సందర్భంగా నగర వాసులు ఫ్యామిలీతో ఉంటారో.. జైల్లో ఉంటారో తేల్చుకోవాలని నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ హెచ్చరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడితే జైల్లో వేస్తామని వార్నింగ్ ఇచ్చారు. ఇప్పటికే నగర వ్యాప్తంగా న్యూ ఇయర్ డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రత్యేక డ్రైవ్ నడుస్తోందని చెప్పారు. ఇది జనవరి 1వ తేదీ వరకు జరుగుతుందని పేర్కొన్నారు. న్యూ ఇయర్ రోజు ఎక్కడ ఉండాలో నిర్ణయించుకోమని సూచించారు. డేంజరస్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్‌లను ఎవరూ ప్రోత్సహించకూడదని కోరారు. 2025లో ఇప్పటి వరకు 5,818



డేంజరస్ డ్రైవింగ్ కేసులు నమోదు చేశామని వివరించారు.

నగరం భద్రత, స్వేచ్ఛ కోసం పోలీసులు ముందుంటారని అన్నారు. సాంకేతికతను మరింత సమర్థవంతంగా ఉపయోగించి, నేరాలను తగ్గించే విధంగా పని చేస్తామని వివరించారు. వచ్చే ఏడాది ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని కృత్రిమ మేధ ఆధారంగా ముందుకు వెళ్తామని చెప్పారు. సైబర్ నేరాల బారిన పడిన వారు సులభంగా కేసు నమోదు చేసుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు. మహిళలు, పిల్లల రక్షణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్న ఆయన షీ టీమ్స్ బృందాలను మరింత పటిష్టపరిచేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.
సోషల్ మీడియా పట్ల ప్రతి ఒక్కరికీ అప్రమత్తత అవసరమని సీపీ చెప్పారు. దీనిపై పిల్లలకు తల్లిదండ్రులు అవగాహన కల్పించాలని సూచించారు. డ్రగ్ ఫ్రీ సొసైటీ కోసం పోలీసులు పాటుపడుతున్నారన్నారు. 2024లో 322

## నాయకుల కొనుగోలు ప్రారంభించిందే బీఆర్ఎస్

నాయకులను కొనుగోలు చేయడం ప్రారంభించిందే బీఆర్ఎస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆరోపించారు. నాయకులను కొనుగోలు చేసింది బీఆర్ఎస్ కాదా అని ప్రశ్నించారు. మంత్రులను సైతం డబ్బులు ఇచ్చి కొన్నది వారేనని చెప్పారు. గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మైనంపల్లి మాట్లాడుతూ పోలీసులతో కొట్టించి ఇష్టం వచ్చినట్లు పార్టీలో చేర్చుకున్నారని ఆరోపించారు. అవినీతి చేసింది బీఆర్ఎస్ వాళ్లేనని




మండిపడ్డారు. హరీష్ రావుహజీజ్ నగర్ చెరువులో ఫామ్‌హౌస్ కట్టుకున్నాడని, దానిని హైడ్రా కూల్చివేయాలని కోరారు. హరీశ్‌రావు పై చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డ), టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌లకు



## 2026లో ఎన్టీఆర్ కు సినిమాలు లేనట్టేనా?

ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రూపొందుతున్న పాన్ ఇండియన్ మూవీ డ్రాగన్ రిలీజ్ డేట్ పై కొత్త రూమర్ టాలీవుడ్‌లో చక్కర్లు కొడుతోంది. 2026లో ఈ సినిమా రిలీజ్ కావడం అనుమానమేనని అంటున్నారు. గత ఏడాది ఫిబ్రవరిలో డ్రాగన్ షూటింగ్ మొదలైంది.ఆ తర్వాత ఏప్రిల్‌లో కొద్ది రోజులు చిత్రీకరణ జరిపారు. వార్ 2తో ఎన్టీఆర్ బిజీగా ఉండటం, ఆ తర్వాత జరిగిన ఓ ప్రమాదం లో చేయికి తీవ్ర గాయం అవడంతో ఆరేడు నెలల పాటు షూటింగ్ నిలిచిపోయింది. ఈ గ్యాప్ కారణంగా ఒకానొక దశలో ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ మధ్య క్రియేటివ్ డిఫరెన్సెస్ కారణంగా డ్రాగన్ ఆగిపోయినట్లు ప్రచారం జరిగింది. ఈ పుకార్లకు పుల్‌స్టాప్ పెడుతూ డిసెంబర్‌లో తిరిగి షూటింగ్‌ను మొదలుపెట్టారు. నాన్‌స్టాప్‌గా వచ్చే ఏడాది వేసవి వరకు డ్రాగన్‌కు ఎన్టీఆర్ డేట్స్ కేటాయించినట్లు సమాచారం. ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతున్న షెడ్యూల్ తర్వాత కొంత గ్యాప్ తీసుకొని యూనిట్ మొత్తం ఫారిన్ వెళ్లనున్నారట. అఫ్రికాలో ఓ భారీ షెడ్యూల్ తెరకెక్కించేందుకు సన్నహాలు చేస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి.

**2027 వేసవిలో**

2027 వేసవిలో ఈ యాక్షన్ మూవీ ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. డ్రాగన్ సినిమాను రెండు భాగాలుగా రూపొందిస్తున్నారు. నాలు గైదు నెలల గ్యాప్ తీసుకొని సెకండ్ పార్ట్‌ను కూడా 2027 ఎండింగ్‌లో రిలీజ్ చేయబోతున్నట్లు వార్తలొస్తున్నాయి.డ్రాగన్‌లో ఎన్టీఆర్‌కు జోడీగా రుక్మిణి వసంత్ హీరోయిన్‌గా నటిస్తోంది. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తున్న ఈ సినిమాకు కేజీఎఫ్ ఫేమ్ రవి బస్రూర్ మ్యూజిక్ అందిస్తున్నారు. దాదాపు నాలుగు వందల కోట్ల బడ్జెట్‌తో ఈ మూవీ తెరకెక్కుతోంది.





## సంధ్య థియేటర్ కేసు – ఏ 11 గా అల్లు అర్జున్

సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో పోలీసులు ఛార్జిషీట్ దాఖలు చేశారు. ఈ కేసులో విచారణ పూర్తిచేసిన పోలీసులు మొత్తం 23 మంది పేర్లను ఛార్జిషీట్‌లో నమోదు చేశారు. ఇందులో ఏ 11గా అల్లు అర్జున్ పేరును చేర్చారు. ఈ కేసులో ఏ వన్‌గా సంధ్య థియేటర్ ఓనర్‌పై అభియోగాలు మోపారు. సంధ్య థియేటర్ యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే ఈ తొక్కిసలాట జరిగినట్లు పోలీసులు ఈ ఛార్జిషీట్‌లో పేర్కొన్నారు. అల్లు అర్జున్, ఆయన మేనేజర్‌తో పాటు బౌన్సర్లను కూడా బాధ్యులుగా పేర్కొన్నారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట సంబంధించి ఆ రోజు ఏం జరిగింది? ప్రమాదానికి కారణాలు ఏమిటనే కోణంలో పూర్తి అంశాలను ఈ ఛార్జిషీట్‌లో పేర్కొన్నట్లు సమాచారం.

**పుష్ప 2 ప్రీమియర్ సందర్భంగా...**

అల్లు అర్జున్ హీరోగా నటించిన పుష్ప 2 మూవీ గత ఏడాది డిసెంబర్ 5న రిలీజైంది. ఓ రోజు ముందుగా ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని సంధ్య థియేటర్‌లోప్రీమియర్‌ను ప్రదర్శించారు. ఈ ప్రీమియర్ షోకు అల్లు అర్జున్ వచ్చారు. అల్లు అర్జున్ రాకతో థియేటర్ వద్ద ఒక్కసారిగా జనాలు గుమిగూడటంతో తొక్కిసలాట జరిగింది. ఈ ప్రమాదంలో రేవతి అనే మహిళ మృతి చెందగా...ఆమె కుమారుడు శ్రీతేజ్ తీవ్రంగా గాయపడ్డారు. అల్లు అర్జున్ థియేటర్‌కు వస్తారని తెలిసి కూడా సరైన జాగ్రత్తలు తీసుకోవడంలో సంధ్య థియేటర్ యాజమాన్యం విఫలమైనట్లు ఛార్జిషీట్‌లో పేర్కొన్నారు. థియేటర్ మేనేజర్‌తో పాటు యాజమాన్యం సరైన భద్రతా చర్యలు చేపట్టలేకపోవడంతోనే ప్రాణ నష్టం జరిగినట్లు పోలీసులు నిర్ధారించారు.ప్రమాదానికి అల్లు అర్జున్‌తో పాటు ఆయన వ్యక్తిగత సిబ్బందిని కూడా కారణమని తేల్చినట్లు సమాచారం. అభిమానులను అదుపు చేయడంలో అల్లు అర్జున్ బౌన్సర్లు విఫలమయ్యారని, థియేటర్ వద్ద పరిస్థితి అదుపు తప్పడానికి అల్లు అర్జున్ టీమ్ కూడా ఓ కారణమని అభియోగాలు మోపినట్లుతెలిసింది.

## శివాజీని వీడని వివాదం

హీరోయిన్ల డ్రెస్‌లపై సీనియర్ యాక్టర్ శివాజీ (Actor Shivaji) చేసిన కామెంట్లు టాలీవుడ్‌లో (Tollywood) పెద్ద దుమారాన్నే రేపాయి. ఇటీవల జరిగిన దండోరా ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో చీరలో నిండుగా ఉంటేనే అందంగా ఉంటూరంటూ హీరోయిన్లకు సలహా ఇవ్వబోయి కొన్ని బూతులు మాట్లాడారు శివాజీ. అనాలోచితంగా శివాజీ చేసిన వ్యాఖ్యలపై అనసూయ, చిన్మయితో పాటు పలువురు టాలీవుడ్ సెలిబ్రిటీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. శివాజీ కామెంట్లను సుమోటోగా తీసుకున్న మహిళా కమీషన్ అతడికి నోటీసులు పంపించింది. నోటీసులకు సంబంధించి శనివారం ఉదయం మహిళా కమిషన్ ఎదుట విచారణకు హాజరయ్యారు.

**మరోసారి క్షమాపణలు...**

అసభ్యకర వ్యాఖ్యలకు సంబంధించి శివాజీ స్టేట్‌మెంట్‌ను మహిళా కమిషన్ రికార్డ్ చేసినట్లు సమాచారం. ఎవరిని నొప్పించకుండా మంచి ఉద్దేశంతోనే తాను సలహా ఇవ్వబోయానని, అనుకోకుండా రెండు తప్పుడు మాటలు దొర్లాయని మహిళా కమిషన్ సభ్యులకు శివాజీ చెప్పినట్లు తెలిసింది. మరోసారి ఇలాంటివి పునరావృతం కాకుండా చూసుకుంటానని హామీ ఇచ్చినట్లు చెబుతున్నారు. తన వ్యాఖ్యలకు సంబంధించి మరోసారి మహిళా కమిషన్ సభ్యుల ఎదుట కూడా శివాజీ క్షమాపణలు చెప్పాడని అంటున్నారు. విచారణ అనంతరం శివాజీ ఏం మాట్లాడుతాడన్నది ఆసక్తికరంగా మారింది.



## తమన్నా కోసం తెగ వెతుకుతున్నారు

2025 అంచనాలకు అందకుండా సాగింది. ఈ ఏడాది టాలీవుడ్‌లో ఊహించని మలుపులు ఎన్నో చోటుచేసుకున్నాయి. టాప్ స్టారకు 2025 అంతగా కలిసిరాలేదు. మరోవైపు కొందరు నయా యాక్టర్లు ఓవర్‌నైట్‌లోనే స్టార్లుగా మారారు. 2025 లో చాలా మంది హీరోయిన్లు ఇండస్ట్రీకి పరిచయమయ్యారు. కొత్త హీరోయిన్ల మెరుపులతో ఈ ఏడాది కలర్‌ఫుల్‌గా సాగింది. నయా అందాల పోటీని తట్టుకొని సీనియర్ హీరోయిన్లు కూడా గట్టిగానే నిలబడ్డారు.2025లో గూగుల్‌లో ఎక్కువ మంది వెతికిన టాలీవుడ్ హీరోయిన్ల జాబితా బయటకు వచ్చింది. ఈ లిస్ట్ లో టాప్ హీరోయిన్లను దాటేసిన మిల్కీ బ్యూటీ తమన్నా ఫస్ట్ ప్లేస్‌లో నిలిచింది. ఈ ఏడాది కెరీర్ పరంగా చెప్పుకోదగ్గ విజయాలు లేకపోయినా తమన్నా గురించి నెటిజన్లు తెగ వెతికారట. 2025లో తెలుగులో ఓదెల 2 సినిమా చేసింది. బాలీవుడ్ మూవీ రైడ్ 2లో స్పెషల్ సాంగ్ చేసింది. ప్రస్తుతం వీ శాంతారం బయోపిక్‌తో పాటు హిందీలో నాలుగైదు సినిమాలు చేస్తూ బిజీగా ఉంది. ఫ్యాషన్ పరంగా పలు అవార్డులు అందుకోవడం కూడా తమన్నా టాప్‌లో నిలవడానికి కారణమైనట్లు సమాచారం.

**నాలుగు బ్లాక్ బస్టర్లు...**

తమన్నా తర్వాత గూగుల్ మోస్ట్ సెర్చ్‌డ్ హీరోయిన్ల లిస్ట్‌లో రష్మిక మందన్న సెకండ్ ప్లేస్‌లో నిలిచింది. టాలీవుడ్, బాలీవుడ్‌లో కలిపి రష్మిక ఈ ఏడాది ఐదు సినిమాలు చేసింది. ఇందులో నాలుగు సినిమాలు బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్స్‌గా నిలిచాయి. ఈ విజయాలతో రష్మిక ఎక్కువగా వార్తల్లో నిలుస్తూ వచ్చింది. మోస్ట్ సెర్చ్‌డ్ హీరోయిన్ల లిస్ట్‌లో సమంత మూడో ప్లేస్‌లో నిలిచింది. ఇటీవలే ఫ్యామిలీ మ్యాన్ డైరెక్టర్ రాజ్ నిడిమోరును పెళ్లి చేసుకుంది సమంత. ఈ రెండో పెళ్లి కారణంగా ఈ ఏడాది సమంత పేరు ఎక్కువగా వినిపించింది. ఈ సీక్రెట్ మ్యారేజ్‌తో పాటు సమంత, రాజ్ నిడిమోరు వ్యక్తిగత జీవితాల గురించి నెటిజన్లు ఎక్కువగా సెర్చ్ చేశారట.

**గేమ్ ఛేంజర్...వార్ 2**

గూగుల్‌లో 2025లో ఎక్కువ మంది వెతికిన టాప్ ఫైవ్ హీరోయిన్లలో కియారా నాలుగో ప్లేస్‌ను దక్కించుకుంది. ఈ ఏడాది వార్ 2తో పాటు గేమ్ ఛేంజర్ సినిమాలు చేసింది కియారా అద్వానీ. టాలీవుడ్ టాప్ హీరోలతో కియారా చేసిన ఈ రెండు సినిమాలు డిజాస్టర్లుగా నిలిచాయి. ఈ సినిమాలపై ఉన్న ఎక్స్‌పెక్టేషన్స్ కారణంగా కియారా పేరు తెగ వినిపించింది. మరోవైపు ఈ ఏడాది మాతృత్వ బంధంలోకి అడుగుపెట్టింది. కియారాకు కూతురు పుట్టింది.